సాక్షి 24|7

విజయనగరం

మంగళవారం 5-7-2011

# మానసిక రోగులకు ఆరోగ్య శిబిరం

**చీపురుపల్లి రూరల్, న్యూస్‌లైన్:** మానసిక రోగుల ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ కోరారు. జాతీయ మానసికఆరోగ్యకార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సమిధ స్వచ్ఛంద సంస్థ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. మానసిక రోగుల కోసం శిబిరం ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ శిబిరంలో మా నసిక సమస్యలను గుర్తించడం, దాని తగిన సల హాలు ఇవ్వనున్నామన్నారు. అలాగే ఆరోగ్య కార్యకర్తలకు మానసిక జబ్బుల గురించి అవగాహన క ల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రాజ్‌కుమార్, సీహెచ్‌ఎన్‌సీ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా.టి.నీలకంఠేశ్వరావు, సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం అధికారి డాక్టర్ విజయగోపాల్ పాల్గొన్నారు.

ఆంధ్రభూమి

విజయనగరం

మంగళవారం, 5 జూలై 2011 12 పేజీలు

# 'మానసిక రోగుల్లో మనోధైర్యం నింపాలి'

చీపురుపల్లి, జూలై 4: మానసిక రోగుల్లో మనోధైర్యం పెంచేవిధంగా కృషి చేయాలని మండలాధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల ఆరోగ్య శిబిరం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎం.పి.పి. మాట్లాడుతూ చీపురుపల్లి ప్రాంతంలో సమిధ సంస్థకు తనవంతు సహకారాన్ని అందజేస్తానని ఆమె తెలిపారు. ఈ శిబిరంలో 35మంది మానసిక రోగులను నిర్వహించి పరీక్షలు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ ప్రైమెరీ వెల్ఫేర్, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు మూడు జిల్లాల ప్రోగ్రాం అధికారి విజయగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వీరభద్రరావు, అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
ప్రజాశక్తి
8 పేజీలు
మంగళవారం 5-7-2011



శిబిరంలో మాట్లాడుతున్న ఎంపిపి ఇప్పిలి వెంకటనర్సమ్మ

# మానసిక రోగుల కోసం 'సవిధ' కృషి : ఎంపిపి

ప్రజాశక్తి–చీపురుపల్లి

రోగులకు అనుకూలంగా నడుచుకొని మానసిక రోగుల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు ఇప్పిలి వెంకటనర్సమ్మ అన్నారు. సోమవారం సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన స్థానికంగా ఏర్పాటు చేసిన మానసిక వికలాంగుల ఆరోగ్యశిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక రోగుల ఆరోగ్య పరిరక్షణకు సమిధ సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమైందన్నారు. చీపురుపల్లిలో సమిధ సేవలకు తమవంతు సహకారం అందజేస్తా మన్నారు. ఈ సందర్భంగా 35మంది మానసిక రోగులను గుర్తించి వారికి పరీక్షలు చేశారు.

మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ ప్రయర్టీ వెల్ఫేర్, పబ్లిక్‌హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీవారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మూడు జిల్లాల ప్రోగ్రాంఅధికారి విజయపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, అధ్యక్షులు శ్రీనివాస్, నిర్వహాకులు సిహెచ్.ఈశ్వరరావు, ఎమ్డివో కె.రాజ్‌కుమార్, డాక్టర్ నీలకంటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈనాడు
విజయనగరం
16 పేజీలు
మంగళవారం 5 జులై 2011

## ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అవసరం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం
అవసరమని చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ
అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమ
వారం మానసిక ఆరోగ్యము పరిరక్షించడం కోసం రోగులను
గర్తించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య
అతిథిగా విచ్చేసిన ఆమె సభను ఉద్దేశించి మాట్లాడారు. సమిద
అనే స్వచ్ఛంద సంస్థ, జాతీయ ఆరోగ్య ఫౌండేషన్ నిర్వహి
స్తున్న ఈ కార్యక్రమం వలన మానసిక రోగులకు చాలా
ప్రయోజనమన్నారు. వీరు అందించే సేవలను అందరు స్వీక
రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రాజ్‌కుమార్,
సీహెచ్‌ఎన్‌సీ వైద్యాధికారి నీలకంటేశ్వరరావు. సంస్థ ప్రతిని
ధులు ప్రొఫెసర్ విజయకుమార్, వీరబద్రరావు తదితరులు
పాల్గొన్నారు.